ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
మంగళవారం 21 జులై 2026
సంపుటి: 1 సంచిక: 34 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ట్రైనీ ఐపీఎస్ ఆత్మహత్యాయత్నం

ఆమెతో ఏడాదిగా సన్నిహితంగా ఉన్నా:

మహిళా ఐపీఎస్‌తో తనకు ఉన్న సంబంధాలపై లేఖ

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి వ్యవహారంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఆత్మహత్యాయత్నానికి ముందు ఆయన లేఖ రాశాడు. ట్రైనీ మహిళా ఐపీఎస్‌తో తనకు ఉన్న సంబంధాలపై అందులో పేర్కొన్నాడు. ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్‌మేట్‌తో ఏడాదిగా సన్నిహితంగా ఉన్నట్లు తెలిపాడు.

- హైదరాబాద్, జులై 20 (సింగిడి)

2

త్రిపుర డీజీపీ ఆత్మహత్య

అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు వెల్లడి

2

ఎస్‌బిఐ పర్యవేక్షణలో

విరాళాల లెక్కింపు

అయోధ్య విరాళాల లెక్కింపుపై కీలక నిర్ణయం

2

అయోధ్య విరాళాల దుర్వినియోగం కేసు

రాజకీయ కోణంలో చూడొద్దు

న్యూఢిల్లీ,జులై 20 (సింగిడి):

అయోధ్య రామమందిర నిధుల దుర్వినియోగం కేసుపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆలయ విరాళాలు దారిమళ్లాయనే ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు సోమవారం విచారించింది. ఈ కేసును స్థానిక పోలీసుల ద్వారా కాకుండా సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా విచారణ జరిపే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దర్యాప్తు పురోగతిపై స్టేటస్ రిపోర్టును ధర్మాసనానికి సమర్పించారు. ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసినట్లు కేంద్రం న్యాయస్థానానికి తెలిపింది.

సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 37కు పెంపు

లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి అర్జున్ రామ్‌పాల్

2

న్యూఢిల్లీ,జులై 20 (సింగిడి):

సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను మరోసారి పెంచేందుకు కేంద్రం సిద్ధమైంది. దీనికోసం రూపొందించిన బిల్లును కేంద్రం లోక సభలో సోమవారం ప్రవేశపెట్టింది. సుప్రీంకోర్టు (నంబర్ ఆఫ్ జడ్జెస్) అమెండ్‌మెంట్ బిల్, 2026ను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్‌పాల్ లోకసభలో ప్రవేశపెట్టారు. దీనిప్రకారం ఇప్పటికే ఉన్న సుప్రీంకోర్టు యాక్ట, 1956ను మార్చనున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలి రోజే కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టడం విశేషం. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 33 మంది జడ్జీలున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 37కు పెరుగుతుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే ప్రభుత్వం ఈ బిల్లును కేంద్రం సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు కొత్తదేం కాదు. దీనిపై కేంద్రం గతంలోనే ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనికి రాష్ట్రపతి కూడా ఇంతకుముందే ఆమోదం తెలిపారు.

విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం

దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది

సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు.

- న్యూఢిల్లీ,జులై20 (సింగిడి):

2

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

నీట్, అయోధ్య విరాళాలపై చర్చకు విపక్షాల పట్టు

తొలిరోజే గందరగోళ పరిస్థితులు మధ్య వాయిదాల పర్వం

చలో పార్లమెంట్

పార్లమెంట్ వద్ద భారీ భద్రత

సోనమ్ వాంగ్‌చుక్ విజ్ఞప్తితో నిరవధిక నిరాహార దీక్ష విరమించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే

జేపీ నడ్డాతో చర్చలకు వెళ్లిన పార్టీ ప్రతినిధులు

మూడు డిమాండ్లు నెరవేర్చాల్సిందే..

లేదంటే నిరసనలు కొనసాగిస్తాం: సీజేపీ

2

ఉద్రిక్తం

పరీక్షల సంస్కరణలు, విద్యా వ్యవస్థలో మార్పుల కోసం చేపట్టిన ఆందోళనలో కీలక పరిణామం జరిగింది. కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే తన నిరవధిక నిరాహార దీక్షను సోమవారం విరమించారు. ప్రస్తుతం దిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

- న్యూఢిల్లీ, జులై 20 (సింగిడి)

ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై

పోలీసుల లాఠీఛార్జ్

కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్

ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

విద్యార్థులకు అండగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ

రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి

ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

2

క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

హైదరాబాద్,జులై20 (సింగిడి)

సమస్యలపై గిరిజన సంఘాలతో

త్వరలో ప్రభుత్వం చర్చలు

గిరిజన హక్కులకు ప్రథమ ప్రాధాన్యమిస్తాం...ఆందోళన పడకండి!



2

జీవో నెంబర్ 3 ప్రయోజనాలు దక్కేలా ప్రత్యామ్నాయాలు చూస్తున్నాం

ఉమ్మడి రాష్ట్రంలో తెచ్చిన జీవో నెంబర్ 3ను గత ప్రభుత్వం పరిరక్షించలేకపోయింది

ఎస్టీల సంక్షేమం, అభివృద్ధిపై సిఎం చంద్రబాబు సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన హక్కులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని...ఈ విషయంలో గిరిజన ప్రజలు ఎటువంటి ఆందోళనకు, అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

అమరావతి, జులై 20 (సింగిడి)

మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం

చివరి దశకు చేరుకున్న పరీక్షలు

2

నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ పనులు

భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ

శాస్త్రీయ విధానంతో కాళేశ్వరం బ్యారేజీల పునరుజ్జీవనం

నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

- హైదరాబాద్, జులై 20 (సింగిడి)

బాన్సువాడలో మళ్లీ

గులాబీ జెండా ఎగరాలి

పోచారం శ్రీనివాస్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలి

ఏ పార్టీలో ఉన్నాడో కూడా తెలియని స్థితిలో పోచారం

పార్టీలో చేరిన బాన్సువాడ నేతలకు కెటిఆర్ ఆహ్వానం

బాన్సువాడలో కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

2

హైదరాబాద్,జులై 20 (సింగిడి)

నత్తనడకన సర్

డిజిటైలేషన్

కేవలం 65 శాతం మాత్రమే పూర్తయినట్లు సమాచారం

2